ఖాతాదారుల సౌకర్యార్థమై పైకమును వాపసు దీసికొనుటకై ఈ ప్రత్యేకశాఖ ఏర్పరుపబడినది.

వెండి బంగారు నగలు తగువడ్డిపై గిర్వి పెట్టుకొనబడును.

౫ గడియారములు, ఇతరవస్తువులు రూ ౫ లకు మాత్రమే. ఈ మంచి సమయమును జారవిడిచికొనకుడు.



రిఫాస్ప్రైబల్ చేతిగడియారములు వీటికొంటే విప్పులో అయుచున్న బంగారమును మించియుండును. సొంపురంగు ౫ గ్యారంటీ. ఒకమంచి బర్మాస్టైంపీసు. ఇదిసరసమైనగంటమాపున దుబాగుండును ఒకలీవరు జేబుగడియారము. ... గ్యారంటీ, ఒకహాండింగు టార్చిలాంపు ... మిట్టుగొల్పును. ఒకమంచిపొడవైన, గట్టి ,,స్వరాజ్ ఫౌం బంగారుపూతపాళితో, ఈమంచివస్తువులన్నియు రూ ౫ లకే. ... రముకొనిచో దరవాపసు, ప్యాకింగు, టపాచార్జీలువేరు. ... అంలో చెపిపోయిన, ఉచితముగా రిపేరీ కర్మబ్రదర్సుఅందుకో బాక్సు నెం. ౨౮౧౨, (జి. పి.) కలకత్తా.

చేరింగు విషయమున విలేఖకులకు సూచన

నన్ను కాగితము పావుతావుకన్న హెచ్చు కించి తైనను వాడిన చేరింగు అగుచున్నది. మునుపు ఇదివరకు చేరింగులు మాపనుచేయుచుంటిమి. గోలకొండకవులసంచిక నిమిత్తమై పద్యములు పంపిన కవులలో నూటికి ౯౦ మందివి చేరింగువచ్చినవి. అందుకై అన్నియు చేరింగు చెల్లించి తీసుకుంటిమి. ఈసందులో విలేఖకులు వార్తలుపంపువారుకూడ జతపడిరి. గోలకొండ కవుల దేమోఅని అవియు తీసికొనుచుంటిమి. ఈ మూడుమాసములలో సుమారు ౩౦ రూపాయాలవరకు చేరింగుకట్నము చెల్లించుకొన్నాము. నేటినుండి చేరింగు యెవ్వరిదైనాసరే మాపనుచేయుచున్నాము. కావున మా విలేఖకులైనవారు వ్రాసినచో పావురావుమీద వ్రాయవలెను. అంతకన్న హెచ్చుగా కాగితము వాడినదానికితగినటిక్కెట్లు అంటించి పంపవలెను. లేదా బుక్కుపోస్టుగా దాని తూకమునకుతగిన టిక్కెట్లన్ని తగులునో విచారించికొని అంటించి పంపవలెను. టపావారికిని మేము తూకము హెచ్చుచేయుమని మనవిచేసుకొంటిమి. ఏమియు చర్యపుచ్చుకొనలేదు. కావున మా విలేఖకులీవిషయమును గమనింతురని కోరుచున్నాము.

— —

గోలకొండ పత్రిక

శ్రీభావనామ సం॥ కార్తీక బ॥ ౧౫

గురువారము

ఇప్పటి విద్యావిధానమందలి ఒక లోపము

మధ్య పాట్నా విశ్వవిద్యాలయ పట్టభద్రీకరణోత్సవసందర్భమున ఉపన్యాసకులగు డాక్టరు ప్రూలీగారు చేసినసూచన ప్రస్తుత విద్యావిధానసంస్కరణమునుగూర్చి ఆలోచించువారికి అత్యాదరణీయమైనది. కాన్వొకేషను సందర్భములయందు పలువురువిద్యాధికులు విద్యావిధానమున సంస్కరించువిషయమై సలహాలు చేసిరిగాని ప్రూలీగారుసూచించిన లోపమునకు తగిన ప్రాముఖ్యము నిచ్చినవారు లేరు.

మనభారతదేశమున — మన రాష్ట్రమునకు చేర్చుకొనవచ్చును — గొప్ప మేధావంతులు విద్యాధికులు పలువురుగలరు. వారిమేధాశక్తి జ్ఞానము వినియోగమగుచో వారికి సోదరరాష్ట్రీయులకును, దేశీయులకును ఉపయోగకరముగను. కాని దురదృష్టమే మో వారిప్రజ్ఞయు, మేధయు, విజ్ఞానమును వినియోగింపబడుచుండలేదు. డాక్టరుప్రూలీ గారు యీలోపమునకు కారణమేమియని సమాధానమిచ్చినారు.

ఈ ముకంటె కుటుంబక్షేమమును, కుటుంబక్షేమముకంటె రాష్ట్రక్షేమమును, రాష్ట్రక్షేమముకంటె దేశక్షేమమును ఉత్తరోత్తరప్రధానముగ ఇప్పటికంటె యెక్కువమంది రాజకీయరంగములోనుండవలెను అని కోరికలుకోరవచ్చును గాని — ఆప్రకారము ఆచరణయందుపెట్టువారు యీపట్టికోరికలవలన లాభమేమి? ప్రస్తుతవిద్యావిధానమందుధర్మమని వివేకపూర్వకముగ నిశ్చయించుకొన్న కార్యమును దృఢమైన పట్టుదలతో నెరవేర్చుధైర్యమును బాలురకుఅలవరచు యేర్పాటు లేకుండుటఒకగొప్పలోపమని ప్రూలీగారు సూచించిరి. నిజము. వివేకపూర్వకముగా ఒకపని నిచేయ నిశ్చయించుకొన్నతర్వాత పిరికితనముతో ఆపనినిచేయక మానునట్టిగ్రాజుయేట్లు ప్రజ్ఞను, మేధను, విజ్ఞానమునుసంపాదించిప్రయోజనమేమి?

కాబట్టి యిప్పటివిద్యావిధానమందలి లోపముదీర్చవలయునన్న ముఖ్యమైనసంస్కరణము విశ్వవిద్యాలయములలోను కళాశాలలలోను నైతికధైర్యమును బాలురహృదయములందు నాటుకొనునట్లు చేయుయేర్పాటు. డాక్టరుగారియీక్రింది వచనములు మాటిమాటికిస్మరింపదగినంత విలువగలవి:

> "వాటికై (రాజకీయశాస్త్రీయం భారతదేశముయొక్క ఉద్ధరణాభివృద్ధులకై) నైతికధైర్యమున్ను, మానవునికిసంబంధించినవిషయములలో యేది సరియైనప్రవర్తనమను దానిని నిర్ణయించుకొనుటలో వివేకమున్న యెంత ముఖ్యములో ప్రజ్ఞాశక్తియు గొప్పగొప్ప నూతనవిషయములను పరిశోధించుటయందు గొప్పతనమున్న అంత ముఖ్యములుకావు తన సంఘధర్మమును చేయకతప్పించుకొను గ్రాజుయేటుపై మూడునేరములున్నవి. మొదటిదియేమన అతడు తనలో లీనమైయుండుగొప్పబుద్ధిని మోసపుచ్చినవాడగుచున్నాడు. రెండవది అతనినిచూచియితరులు తప్పుత్రోవలకు దిగుచుందురు. మూడవదిఅట్లుచేసినవాడు తానుయే విశ్వవిద్యాలయముక్రింద విద్యసంపాదించెనో ఆవిశ్వవిద్యాలయము యెడలనే కృతఘ్నుడగును.
>
> అట్లుగాక తాము నిర్ణయించుకొనిన ఉన్నతాదర్శములను యెంతటి దురదృష్టకాలములోకూడ వదలకయుండునట్టియు, పబ్లికుధర్మమునుదానిని తమదైనందిన జీవితములో పేరుకుమాత్రముగాక యథార్థముగా ఆచరించునట్టియు, ప్రజల ఉద్రేకపిచులు త్రోసికొనిపైబడుచున్నను చెదరక తాము మనఃపూర్వకముగా నిర్ణయించుకొన్న అభిప్రాయములలో స్థిరముగనుండునట్టియు గ్రాజుయేటులు — తమ రాష్ట్రమునకును దేశమునకును మహోన్నతమైనసేవజేసినవారై తమ విశ్వవిద్యాలయములకు ప్రతిష్ఠనుసమకూర్చగలరు."

ఈఆదర్శము సంపూర్ణముగసాధింపబడిన స్వాతంత్ర్యభారతదేశస్వాతంత్ర్యము అంచేతిలోనే అగపడును.

— —

వ్యవసాయ ప్రదర్శనము

౩౦ నవంబరువాడు ఖాండేషులో వ్యవసాయపు ప్రదర్శనము జరిగినది. వ్యవసాయసంబంధమగు క్రొత్తపనిముట్లు పురుగులబోగొట్టుపద్ధతులను ప్రదర్శింపబడినవి. చాలమంది వ్యవసాయకులు ఈప్రదర్శనమునకువచ్చి ఆనందించిరి. వచ్చినవారిసంఖ్యదాదాపు ౧౦ వేలు. వ్యవసాయకులకు వారివారిభాషలో సంగతులబోధించుటకు ఏర్పాటులు చేయబడెను. వారికిభోజనసదుపాయములు చేయబడెను. జిల్లాలకు మూలు అధికారులతోడ్పాటువలన ఈప్రదర్శనము జయప్రదముగా జరిగినది. ప్రభుత్వప్రచురణశాఖవారు ప్రకటించుచున్నారు.

— —

గ్రామ పంచాయతుల స్థాపనగూర్చి ఆలోచన

"గ్రామ పంచాయతులపద్ధతి నేర్పరచుటయు, న్యాయవిచారణయిప్పటికంటె యెక్కువతృప్తికరముగజరుగగల్గునట్లు న్యాయవిచారణ శాఖకు సంబంధించిక్రొత్తనిబంధనలను చేయుటయు ఇవిమేమిప్పుడుఆలోచించుచున్న విషయములలో కొన్ని" అని హైదరాబాదు హైకోర్టు ప్రధానన్యాయాధిపతియగు నవాబ్ మిర్జాయార్జంగుబహదర్ గారున్యాయవిచారణ శాఖకుసంబధించిన ౧౯౩౩ అక్టోబరుఆఖరులో అంతమగుసంవత్సరపు నివేదికలో వ్రాసినారు.

నివేదిక సంవత్సరములో యీరాష్ట్రమందుది వానీ,ఫౌజ్ దారీన్యాయపరిపాలనమునుగూర్చివ్రాయబడిన. అంకెలు మొదలగు విషయములన్యాయవిచారణ యెంతనేర్పుగానుతృప్తికరముగానునిర్వహింపబడినదో నిరూపించుచున్నవి.

"మేముఅభివృద్ధిని ప్రధానముగదలంచితిమిఅని చెప్పుచు ప్రధానన్యాయాధిపతిగారునివేదికవత్సరములో పూర్తికాలముపనిచేయునట్టి ఖఫీఫాన్యాయాధిపతియొకడు నియోజించబడెనను చున్నారు. జిల్లాలలోన్యాయాధిపతులఅధికారములు యెక్కువచేయబడినవి. అంతేగాకదివానీసంబంధములైనవ్యవహారములు త్వరగాపరిష్కరింపబడుటకై ఉద్దేశింపబడినచిత్తుశాసనము చట్టముచేయబడెను. ప్రస్తుతముండుయితరశాసనములను సవరించుటకు చేయబడినచిత్తుశాసనములును చట్టములుచేయబడుటకై పంపబడినవి.

జలగండమునుండి తప్పించుట

బాజీ కృష్ణారావు. బి. ఏ. బి. ఎల్ గారు ౩-౧౨-౧౯౩౪ నాడు యిట్లు వ్రాయుచున్నారు:—

పోయిన సాయంకాలము నేనున్ను మరికొందరున్ను హైదరాబాదులో నదీతీరమున ఆదిహిందూ పాఠశాలా భవనములో చేరియుంటిమి. అట్లుండగా మాకు సుమారు ౧౦ యేండ్ల హరిజన శిశువుయొక్క వలె యేడ్పు వినబడెను. ఆ దంతయు యెందుకాయని చూచునంతలో ఒకడు దగ్గరనుండు తోటలోని నీటితొట్టినుండి ౪ యేండ్లవయస్సుగల బాలికనొకదానిని యీవలికిలాగెను. ఆతొట్టిలో నీరు సుమారు ౩ అడుగుల లోతుండెను. పాపము ఆచిన్నపిల్ల చలికివణకుచు ఏడుచుచుండెను... .... మేమంతట మరలఅట్టి ప్రమాదములు జరుగకుండునట్లు తొట్టెపయి తాత్కాలికముగా పెద్దచెక్కను మూతవేయించితిమి. యింటి గారు పోలీసు అధికారులును, ప్రమాదమునుగురించి మరల యిటువంటివి జరుగకుండునటుల చూతురుగాక!

పురపాలక సంఘసభ

మొన్నటి నాడు జరిగినసభ క్రొత్తసభాసదులతో సమావేశమైన మొట్టమొదటిది మొత్తము ౩౬-గురు సభాసదులువచ్చియుండిరి. నవాబ్ మెహదియార్ జంగు బహదరుగారు (రాజ్యాంగశాఖామాత్యులు) అధ్యక్షతవహించిరి. మొదటస్థాయిసంఘసభ్యులు నిర్ణయింపబడిరి. వీరెవ్వరు:

(౧) రాజాబహదరు వేంకటరామారెడ్డిగారు ఓ. బి. ఇ
(౨) దేశభక్త వామనరావుగారు
(౩) రామమోహనలాలుగారు
(౪) షా అబుల్ హసన్ సయ్యదలీగారు
(౫) నవాబు రహమత్ యార్జంగుబహదరు
(౬) మిర్జా ఆలియార్ ఖాన్ గారు

ఉపాధ్యక్షుని యెన్నికకొరకు ఎన్నుకొనబడిన [౧౩] గురు సభాసదులకుమాత్రమే ఓటుననిని అధ్యక్షుడు నిర్ధారణచేసెను. రాజాబహదరు వేంకటరామారెడ్డిగారు దేశభక్త వామనరావుగారు తమఅభ్యర్థిత్వము వదలుకొనిరి. వోటిచేసినమిగతయుద్ధములో అబులహసన్ సయ్యదలీషాగారోడిరి. నవాబుబహదర్ యార్జంగుబహాదరుగారు గెల్చిరి.

— —

పోలీసులుకూడదన్న సభ జరుగుట

మహారాజగంజులో ఆర్యసమాజ వ్యాఖ్యానము

శనివారము ౨౯వ తేదీన మహారాజగంజు ఆర్యసమాజ మందిరములో పండిత నరేంద్రజీగారి వ్యాఖ్యానము ఏర్పాటైనది. వ్యాఖ్యానము ఆరంభము చేయుటకు అర్ధగంట పూర్వము, పోలీసు ఠాణానుండి సబుఇన్స్పెక్టరు రాబడి యిది పబ్లిక్ మీటింగు. పోలీసువారి అనుమతిలేనిదే మీటింగు చేయకూడదని చెప్పగా నరేంద్రజీగారు, ఈ మీటింగు మత సంబంధమైనది మరియు ప్రతివారము జరుపబడును అనుమతి అవసరము లేదు అని చెప్పిరి. ధర్మమువిషయములో సాయంకాలము ౬౹ గంటల సమయమందు పోలీసు అధికార్లమాటను సభవారు లక్ష్యము చేయక ప్రకారముగా జరిగెను.

నిజాం ఆయుర్వేద వైద్యాలయము

౨౯వ తేదీన శనివారము మహోన్నతముగా షావుర్వాజాలో ఏర్పడిన విద్యుద్దీపికలచే నలంకరింపబడిన ఆయుర్వేద వైద్యాలయ మందిరమున గొప్పవారిసభ సాయంత్రము ౫ గంటలకు సమావేశమైనది. దివ్యములగు ఏర్పాటులు ఆహ్వాన సంఘమువారు చేసిరి. ౫ గంటలతరువాత యువరాజాగారు వచ్చిరి. వైద్యాలయమును స్వహస్తములతో తెరచిరి.

వైద్యాలయమందు బోధనా తరగతులు, స్త్రీలచికిత్స శాల, శస్త్రవైద్యశాల, రసాయనశాల మున్నగు నవి చాల బాగుగా ఏర్పాటుపబడి యుండెను.

పచ్చపట్టుబట్టపైన మనోహరముగా చిత్రింపబడిన పత్రములో యువరాజావారికి సమర్పింపబడెను. అపత్రమునందు ఆయుర్వేద వైద్యపద్ధతియొక్క ఆరంభము దానివికాసము దానియోగ్యత వివరింపబడి ప్రభుత్వమువారి పోషణము గోరబడియుండెను. పత్రము వెండి పేటికయందుంచి శ్రీ యువరాజాగారికి సమర్పింపబడెను.

అల్పాహారము హిందూ ముస్లిములకు విడిగా ఏర్పాటుపబడియుండెను. ఏర్పాటులన్నియు చాల బాగుగ నుండెను.

ఈ మహాకార్యమును ప్రారంభించిన ఆయుర్వేద వైద్యమహాశయులు అభినందనీయులు ముఖ్యముగా చంద్రశేఖర గుప్త భిషగ్వర్యులు చూపిన యుత్సాహము, నిరుపమమైన శ్రమ మొదలగునవి ప్రశంసనీయముగా నుండెను.

యువరాజాగారు వైద్యాలయమును తెరచిన తరువాత అల్పాహారములు భుజింపబడెను. సాయంత్రము ౭ గంటల వరకు ఆంధ్రులు అన్యప్రాంతములకు వెళ్లి మాటుచుండిరి.

ఆర్యసమాజమువారిచే క్రైస్తవుని శుద్ధి

సమాజభవన ద్వారమువద్ద ఖుఫ్యాపోలీసు అధికారులు

(ఒక విలేఖరి)

హైదరాబాదు మహారాజ్‌గంజులోని ఆర్యసమాజ భవనములో క్రైస్తవుడుగా పుట్టియున్న ౨౨ యేండ్ల వయస్కుడగు జేమ్సు అనువాడు డిసెంబరు ౬వ తారీఖు శనివారమునాడు శుద్ధిపూర్వకముగా హిందూమతములో చేర్చుకొనబడెను. శ్రీ సార్వదేశిక ఆర్య ప్రతినిధిసభ ప్రచారకుడగు పండిత బాలకృష్ణరావు, బి.ఏ. బి.ఎల్. గారు ఆచార్యులై వైదిక మతముయొక్క ప్రాశస్త్యమునుగూర్చియు, గాయత్రీమంత్రార్థమునుగూర్చియు ప్రవచనముజేసిరి. జేమ్సు అను పేరు మార్చి శాంతదేవ అను పేరు పెట్టబడెను. శుద్ధికార్యము పూర్తియైనపిమ్మట సభకు వచ్చిన వారందరికిని మిఠాయి పంచిపెట్టబడెను. వచ్చినవారందరు ఆమితానందము నొందిరి. పండిత్ జీగారు ఉపన్యాసములో శుద్ధిపొందినవారికి బోధించిరి. గదా యేసుక్రీస్తు జగద్గురువు గొప్పవాడు బోధకుడు. ఆయనను పూజించుట మానుకొనకుము. బైబిలునుకూడ చదువుచు నేయుండుము. అందులో ఆత్మతత్త్వమును గూర్చినవిషయములు వెక్కువగలవు నాటినిచదివి లాభముపొందుము. అవన్నియు వేదమునుండి సంపాదించబడినవే. వేదము మతమునుగూర్చియు, శాస్త్రమునుగూర్చియు నెక్కువ స్వచ్ఛములైన ప్రకాశమానములైన విషయములను తెలుపుచున్నది'' బాలకృష్ణరావుగారికి సహాయముగనుండినవారిలో ముఖ్యులు పండిత్ నరేంద్రజీ. మహాశయరామస్వామిజీగారు మొ॥ నుండి హరిజనుడుగా నుండిరిగాని యిప్పుడు స్వజాతి శుద్ధినొంది యున్నవి. పిమ్మట పండిత నరేంద్రగారు ధర్మమునుగూర్చి ప్రవచనము చేసిరి. ౧౦ మంది అతిథులు వచ్చిరి. పోలీసు అధికారులు ఆ సేవకులు తమ సహచరులతో, ఖుఫ్యాపోలీసు అధికారులు సాధువులతోను మందిరము బయట ద్వారము సమీపమున నిలుచుండిరి.

అదాలతులో దాంపత్యవిషయమై సలహాలు

లండనులో ఒక మేజిస్ట్రేటు తన కోర్టులోనికి వచ్చు దాంపత్య సంబంధమైన వ్యవహారములన్నిటిలోను అనుకూల దాంపత్యములేని దంపతులకు సలహాలనిచ్చుటకై "దాంపత్యపు డాక్టర్లను" కొందరిని యేర్పాటుచేసినాడు. "దాంపత్య సంబంధమైన యీ వ్యవహారపు చిక్కులన్నియు దంపతుల జీవితము సరిగా నుండకపోవుటచే సంభవించుచున్నవి" అని ఆ మేజిస్ట్రేటు చెప్పెను. ఇట్లు నియోజించబడిన డాక్టర్లు ఇద్దరు దంపతులను చూచి మాట్లాడి వారివారి జీవితముల నెట్లు అనుకూలముగ గడపవచ్చు సలహానిత్తురు.

సైన్యములతగ్గించి ప్రజల పన్నుల భారముల తగ్గించుట

జపాను విధానము

టోకియో, నవంబరు ౨౯ —

జపాను పార్లమెంటుసభలో జపాను విదేశాంగమంత్రి హిరోటాగారిట్లు జపానువిదేశాంగవిధానముగూర్చి ప్రకటించిరి.

"ఆయుధవిసర్జన భావమునకు అనుగుణముగ నౌకాదళములను తీవ్రముగ తగ్గించి ప్రజలపన్నుల భారమును తగ్గించుటకు ప్రయత్నించెదము. ఆసంకల్పము నెరవేర్చుటకు నౌకాదళమునుపైతెవంతవరకు తగ్గించగలమో యోచించుచున్నాము. యుద్ధమునకు ప్రయోగించుటకు యుద్ధములను విస్తారముగా తగ్గించినను ఏకొంతైయయుక్తముగా నుండునని నిర్ణయించితిమి. ప్రభుత్వము ఇంకొకప్రభుత్వమును ముట్టడించుటకు వీలులేకుండ చేయుటకును రక్షణకై సైన్యములను సరిగా యేర్పాటు చేయవలెను. మరియు ఆయా ప్రభుత్వములు తమలకు తమ రక్షించుకొనుటకు వీలుండవలెను. పై విధానమును అనుసరించి మనసంకల్పము నెరవేరుటకు మన ప్రతినిధులు వారిప్రయత్నములు సాగించుకొనుచున్నారు."

తుంగభద్ర నీటి తగాదా

మధ్యవర్తి లేకయే పరిష్కారమగు సూచన

బెంగుళూరు, డిసెంబరు ౨ —

మద్రాసు, మైసూరు, హైదరాబాదు రాష్ట్రముల ప్రభుత్వములు బెంగుళూరులో నొక రహస్య సమావేశమై తుంగభద్రనీటి తగాదాను పరిష్కారముచేయుటకు ప్రయత్నించెను అప్పుడు పరిష్కారము కుదురలేదు. భారత ప్రభుత్వము మధ్యవర్తిగా నియమించుకొనవలయునని యెంచిరి.

తుంగభద్రలో సంవత్సరమునకు ౨౩౫ ౧౦౦,౦౦౦,౦౦౦ ఘ. అడుగుల నీరు సప్లయి యగునని మద్రాసు ప్రభుత్వము వారు అంచనా వేసిరి. మైసూరు ప్రభుత్వము దీనిలో మూడవవంతుగా సుమారు ౫౦,౦౦౦,౦౦౦,౦౦౦ ఘ. అడుగుల నీరుపయోగించుకొనవలెనని కోరెను. తక్కిన ప్రభుత్వములు దీనికి సమ్మతించలేదు. మద్రాసు ప్రభుత్వమువారి అంచనా సరియైనదికాదనియు. నీటికఱవు దినములలోకూడ తుంగభద్రనుండి ౩౨౫ ౦౦౦,౦౦౦,౦౦౦ ఘ. అడుగుల నీరు సప్లయియగునని మైసూరు ప్రభుత్వము స్పష్టపఱచెను. అందు ౫౦,౦౦౦,౦౦౦,౦౦౦ ఘ. అడుగుల నీరు చాలునని మైసూరు ప్రభుత్వము తెలిపెను. మైసూరు ప్రభుత్వము వారి అంచనా సరియైనపక్షమున ౫౦,౦౦౦ ౦౦౦,౦౦౦ ఘ. అడుగుల నీరు మద్రాసు హైదరాబాదు ప్రభుత్వములకుపంచబడునని తెలియుచున్నది. పైసంగతులనుబట్టి మధ్యవర్తితో అవసరములేకయే పరిష్కారము కుదురవచ్చునని తెలియుచున్నది.

తుంగభద్ర నీటివిషయమై మైసూరు ప్రభుత్వము వారి అంచనా సరియైనదని కాక, అంచనా సరియైనపక్షమున నీటిసప్లయిలో తమవంతుకు ఎక్కువవచ్చుచున్నందున మైసూరు ప్రభుత్వము ౬౦,౦౦౦,౦౦౦,౦౦౦ ఘ. అడుగుల నీటిని పంచుకొనుటకు మద్రాసు, హైదరాబాదు ప్రభుత్వములు సమ్మతించునా లేదా అను సంగతి తేలవలెను.

(ఆంధ్ర పత్రిక)

చమత్కారమైన ఉత్తరములు

(కే. నారాయణ రెడ్డి)

సారా ఎందుకు త్రాగినావంటే కల్లుకొత్తదిగాలని అన్నాట్ట

* * * * *

అప్పు ఎందుకు చేసావంటే ఆస్తిగా నేనాపేసనందుకు.

* * * * *

మామను ఎందుకు కొట్టావు రా అంటే చిన్నాయన అనుకొని అన్నాట్ట

* * * * *

అప్పు లేదు తెస్తే ఇవ్వను అన్నాట్ట ఓ సత్యవాది.

* * * * *

కల్లు తాగి కింద పడి ఇదేమిరా అంటే చేపలు పడుతున్నా నన్నాడట.

* * * * *

సనాతనులకు, సంస్కారవాదులకు సూక్ష్మభేదమే.

మూలోద్దేశ్య మొకటే

మరణభావనున్నకై ఉభయులకు విజ్ఞప్తి

ఈనెల ౯,౧౦,౧౧ తేదీలలో ఖమ్మంమెట్టునందు తృతీయాంధ్ర మహాసభ సమావేశము కానున్నది. యీసభను ఖమ్మంమెట్టున కాహ్వానించుటకై యుత్సాహముగల యువకులందరు నాతో సమాలోచన చేసినందున, నేను దానికి అంగీకరించితిని కాని దానికిని నాకును గలిగిన అభిప్రాయభేదముల వలన తదాహ్వానసంఘముతో నేను సంబంధ ముంచిదలచుట యుక్తము గాదని లేఖమూలమున వారికి తెలిపినాను. అదియట్లుండనిండు. సభాసమావేశకాలము సమీపించున్నదికావున నాకతోచిన ముఖ్యాంశముల గొన్నిటిని తెలుపుట నాకర్తవ్యకర్మమని తలంచుచున్నాను.

ప్రస్తుత మేవంక జూచినను సనాతనము సంఘసంస్కార వాక్యములు ప్రతిధ్వనించుచున్నవి. సనాతనవాదులు సంస్కారవాదులు ఉభయుల ఆశయములును పవిత్రవంతములే. ఉభయులును దేశము నభివృద్ధికి తేవలెననువారే. కాని దేశముయొక్క స్వరూపనిర్ణయమందు యుభయులను భిన్నాభిప్రాయులు. కావున తత్సాధనములుకూడ వేరువేరుగానుండ నవకాశమిచ్చినది. సనాతనవాదులు ఆచరణయోగ్యమైన సనాతనస్వరూపమును నిర్ణయించి చెప్పజాలరు. అట్లు గ్రహించిరేని సంస్కారవాదులు వారి వక్షేపింపరు. వీరును సంస్కారస్వరూపమును నిర్ణయించునప్పుడు పాశ్చాత్య సభ్యతను రాజకీయ వాతావరణమును మాత్రమే దృష్టియందుంచుకొని ఆదియేతమ కాదర్శమని విశ్వసించుచున్నారు.

మనమందరము భరతఖండవాసులమనియు మతమే మన ఆస్తికమునకు మూలాధారమనియు, దానిని విడనాడి మనము మనభారతీయతను భ్రష్టపరచజాలమనియు సంస్కారవాదులు తమ పాశ్చాత్య సభ్యతానుకరణావేశమున మరచియున్నారు.

[illegible] శ్రేయాభివృద్ధి కాటంకముకల్గించు మతమూఢాచారములనుమూలచ్ఛేదము చేయదగినదని సంస్కారప్రియుల యభిప్రాయము. సనాతనప్రియులుగూడ శ్రేయాభివృద్ధి నాశించువారే. అందువలన తన్మార్గమున కవరోధముకల్గించు బంధనము లుండరాదని మెల్లగా తొలగింపవచ్చునని మందస్వరమున చెప్పుచున్నారు. కాని ఆచారములు క్రమక్రమముగా తత్త్వదర్శనములననుసరించి గాని [illegible] పోటుకల్గించకుండ జరుగుచుండినప్పుడే సమ్మతించి చూచిన ఉభయపక్ష వాదములసారము ఇంతియెకాని [illegible] కారణములచేతనే ఉభయపక్షీయులును అనవసర వేళలందు ఖండనమండనలతో మాటలయందేర్పడుచున్నది. ఇదంతయు మా [illegible] మీతప్పు ఉభయులును. అతిహీనమైన కాలప్రవాహమున పడి [illegible] సంస్కృతులవలె గొట్టుకొని పోవుచున్నారనుట నిశ్చయము. కావున ఇప్పట్లు ఇతరసంస్థల ననుకరించుట మాని ఆవేశము మానివైచి స్థిరబుద్ధితో అన్నిటిని గమనించి [illegible] చేసికొనవలయును.

సనాతనధర్మనిర్వాహణమను మాటను సనాతనవాదులు [illegible] కాని దానినిర్వచనమును స్వరూపనిర్ణయమును [illegible] జాలమన్నారని చెప్పియున్నారు. చేసెదమని చెప్ప [illegible] ంపరాని అభ్యంతరములు సమాధానములేని అత్యాచారములకు [illegible] వెడలిపెట్టి యున్నారు. [illegible] జాతియను అధఃపతనము జేయు శ్రేయోభివృద్ధి ప్రతిబంధకములైనవి. సంస్కారప్రియులు జాతీయతను ధ్వంసపరచెప్పుచున్నారు కాని వారి సాధనమార్గములు మాత్రము తదనురూపములుగ లేవు. [illegible] మతమూలధర్మములు లెన్నటికిని భేదింపరానివియు [illegible] వలెను. అనాదియైన ఆచారములనుకూడ ఆచారములు సాధనాముల [illegible] జాతీయతను సుస్థిరపరచునవి. మూలధర్మములు ఆచారములు కాలమాననీతులననుసరించి మారునవి, మారుచున్నవి. సాధనవిధానములు సాధ్యాసాధ్యమైనవి [illegible] మాత్రములు లేక ధర్మములు మాత్రము సునిశ్చితము [illegible] గ్రహించుటయే [illegible]

సునిశ్చితప్రజ్ఞగలసాధకులు కావలెను. ఈ రెంటి సాంకర్యమున (ధర్మములు, ఆచారములు) వలన నేమనకిట్టి పొరపాటులు కల్గుచున్నది. అట్టిమూలసూత్రములను నిర్ణయించి వాటికవరోధమార్గములను సంస్కరించి జాతీయతను ధృఢపరచుటయే ఆంధ్రమహాసభయొక్క ముఖ్యవిధి. ఈవిధి కార్యరూపమున నిర్వహించక ఇతరసంస్థలయనుకరణమున గొన్ని తీర్మానములమాత్రము లాంఛనముగ పరిష్కరించుకొని సభచాలించినయెడల అది మూన్నాళ్ళ ముచ్చటవలెయుండి స్వప్నమువలెఅంతర్హితమగుటయే పలితమగునని గ్రహింపవలయును.

ప్రతిజాతికిని కొన్ని ముఖ్యలక్షణములుకలవు. అది వేషభాషలు, దేవపూజావిధానములు మొదలగు గాని యుండును. ఇవిమారినప్పుడు ఆజాతికి అధఃపతనమారంభమైనదని నమ్మవలెను. దేశోద్ధారకమహానుభావులు ఈతారతమ్యమును గ్రహించి బాలురను తదనుసరణముగ నడుపవలెను, తామునడచి చూపవలెను,

ఆంధ్రులు నిజమైన అభివృద్ధిని కోరుకొనువారు ముఖ్యముగా పైమాటనిశ్చితపరిచుమార్గముల వారకనిర్ణయించవలెను వారిప్రతితీర్మానమునందును ఈమాటవిలక్ష్యముగా నుంచవలెను,

అధికమైన సాంఘికాభివృద్ధియనువదము కానిపని నిష్ప్రయోజనము. ఈపదములకు నిర్వచనము ఎవరికివారు సృష్టించుకొనుచున్నారు యదేచ్ఛగ ప్రవర్తించుచున్నారు,

కావలసినదిసిద్ధాంతకార్యము ఆచరణయోగ్యమైనసాధనములను నిర్ణయించి పనిచేసి చూపవలసినసందర్భమిది, పరస్పరము భిన్నాభిప్రాయములు కల్గించి, పార్టీలసృష్టించి, చీలికలు కల్గించువిధానములు పనికిరాదనుటకు, హిందువులు శ్రుతిస్మృతులకు బద్ధులు. వాటిని అతిక్రమించినయెడల నుసరించి సంచరించెదమని తీర్మానించుకొనుట ప్రమాదము, మతమునకు సంబంధించిన ఏతీర్మానమైనను శ్రుతిస్మృతుల యాధారమున చర్చించి నిర్ణయించవలెను, లేదా మానుకొనవలెను, యుక్తివాదములతో అట్టి మహత్తరఅంశములను పరిష్కరించరాదు, యుక్తివాదములు అముఖ్యములని తలంచి నాయభిప్రాయము. శ్రుతిస్మృతుల నవమ్మనివారమనియు వాటితో మనకు సంబంధములేదనియునిర్ణయించవలెను, అప్పుడు నిశ్చితముగా గంధాధారములు గలవారు ఒక తెగగాను లేనివారొక తెగగాను విడిపోదురు, బహుశా అట్టిసమయము రాగూడదు, వచ్చిన యెడల సనాతనవాదులు సంస్కారవాదులను వారిస్వరూప నిర్ణయము సులభమగును,

ఇంతకంటెవిశేషము చర్చించి చదువరులను విసుగుపుట్టించదలచలేదు, ఆంధ్రసభ్యత దాని ఆధ్యాత్మికస్వరూపము నాశ్రయించియున్నదనియు దానినివిడిచినచో సభ్యతేమనజాలదనియు ఆది శ్రుతిస్మృతులపైయాధారపడినదనియు ఆచారములు జాతీయతయొక్క మూలసూత్రములు కావనియు ఆవిమార్పునొందు స్వభావముగలవనియు అర్థకాభివృద్ధిరాచకీయవాతావరణమెంతసన్నిహితమైనదియైనను ఆత్మమాత్సన భోగాభివృద్ధియే జాతియొక్క పూర్ణనిర్మాణము కావనియు ఒకపక్షము చెక్కినాయనమానవుని ఆరోగ్యమువంటిదనియు గ్రహించి జాతీయనిర్మాణమునకవసరమైన మూలసూత్రముల నేమరక ప్రతిపార్టీవారును తమతమపట్టుదలలను వదలి తమశక్తికిమించిన త్యాగము కాకున్నను మాత్రమున ప్రవేశపెట్టుక ఐక్యబుద్ధితో సభను నిర్వివాదముగా నిర్వహించుటకై ఉభయపక్షములవారు (సనాతనవాదులు, సంస్కారవాదులు) గోరుచున్నాను

ఇట్లు
వేముకంటి రామకృష్ణారావు
వకీలు
ఖమ్మంమెట్టు

తృతీయాంధ్ర మహాసభ

ప్రభుత్వాంగీకారము వచ్చినది

తృతీయాంధ్రమహాసభ ౯, ౧౦, ౧౧ బహమన్ తారీఖులలో ఖమ్మమునందు శ్రీయుత పులిజాల వేంకటరంగారావు గారి అధ్యక్షతతో స్త్రీలసభ శ్రీమతి ఎల్లాప్రెగడ సీతాకుమారి గారి యధ్యక్షతతోను జరుపుటకు ప్రభుత్వము వారియంగీకారము లభించినది. ఈవిషయమును వివరముగా హనుమకొండ వరంగల్లు అవ్వాలు తాలూకుదారుగారికి హోం సెక్రెటరీనుండి పంపబడిన దానిప్రతియొకటి కేంద్రసంఘకార్యదర్శికి ౧ బహమను నాడు అందజేయబడినది

కనుక మహాసభజరుగుటకెట్టి యాటంకములు కలుగజాలవనినిర్ధారణపడినది కనుక దేశీయ సోదరసోదరీమణులు ఈ మహాసభలో పాల్గొనుటకు దివ్యమైనయవకాశము లభించినది

సహకార సంఘము

సహకార యూనియనువారు మారేడులోనుండు తమ ప్రచారకులను ముఖ్యదీపములతో ఆంధ్రమహాసభాసందర్భమున ఉపన్యాసమిచ్చుటకు పంపుటయైనదికనుక ఈవిషయమునకూడ ప్రచారము జరుగగలదు

వ్యవసాయ ప్రదర్శనము

ప్రభుత్వమువారి వ్యవసాయశాఖాధ్యక్షులు తమక్రింది అధికారులకు ప్రదర్శనము ఏర్పాటులు చేయుటకు హుకుముదయచేసినారు వరంగల్లులోని అధికారులతో ఖమ్మముయొక్క జిల్లావ్యవసాయాధికారి ఉత్తరప్రత్యుత్తరముల నడపినారు. ఈ విషయమున కేంద్రసంఘకార్యదర్శికికూడ స్థానికాధికార్లవాని వారని తెలిసినది.

వ్యవసాయశాఖాధ్యక్షులు ప్రత్యేకముగా ఆంధ్రదేశప్రవ్యవసాయకులకొక సందేశముపంపుదురనియు అది మహాసభలో చదువుటకై ఆంధ్రమునందు ముద్రింపబడునని యు తెలియుచున్నది

అవ్వాలు తాలూకుదారుగారు

జిల్లా అధికారులగునట్టి ఆంధ్రమహాసభ విషయమున మంచిఏర్పాటులు చేయుచున్నారని తెలియుచున్నది ఆదిన ములలో బహుశః వారు వచ్చుటనే యుండురేమోనని ఊహించబడుచున్నది

ఒకరాత్రిలో మూడుచోట్ల అగ్నిచయము

[illegible] హైదరాబాదు నగరములో మూడుచోట్లయిండ్లు పరశురామప్రీతియునవి అగ్నిచల్లాప్పుయంత్రము సమయమునకు ప్రవేశించినందున నష్టము తప్పినది.

హైదరాబాదు రిలీఫుసంఘము

ఈసంఘముయొక్క వారికసమావేశము ఇటీవలజరిగినది దానిలోగడచినవత్సరమున చేసినపనులవివరము లవచారకులు శ్రోతలకువినిపించెను

సంస్థానములు బ్రిటిషిండియాతో కలియవలెను

వాటి ప్రత్యేకత అనర్థదాయకము

లండనులో సైమనుగారి ఉపన్యాసము

లండన్, నవంబరు ౩౦౼

సైమన్ కమిటీనివేదిక రాష్ట్రములలో బాధ్యతాయుత ప్రభుత్వము నేర్పఱచి కేంద్రప్రభుత్వమునందు బాధ్యత నేర్పరుపకపోయె ననుమాట పూర్తిగా నిజముకాదని డంఫ్రయిస్ అనుస్థలము నసాయంకాల మపన్యసించుచు సర్ జాన్ సైమను గారుచెప్పిరి. సైమన్ కమిషనువారి విచారణ బ్రిటిషుఇండియా విషయమైనమాత్రమే జరిగెను. కాని భారత రాజకీయసమస్యయొక్క నిజతత్వము వారికి బోధపడ మొదలైనప్పుడు ఉత్తరోత్తర బ్రిటిషుఇండియాకును, భారత సంస్థానములకును రాజ్యాంగవిధానమునందు సన్నిహిత సంబంధమేర్పఱచుట యవసరమని తమకుస్పష్టమయినదని ఆయనచెప్పెను. సైమన్ నివేదికలో ఫెడరేషను ప్రభుత్వములకుగల యవకాశములన్నియు వివరముగా తెలుపబడియుండెను. కాని చాలకాలము వరకు సంస్థానాధిపతులు సమాఖ్యలోచేర నంసిద్ధులుగా నుండునట్లు నివేదిక వ్రాయునపుడు కనబడెను. కాని తామునివేదిక సమర్పించిన తరువాత (౧౯౩౦ సంవత్సరములో) సెలెక్టుకమిటీ వారిప్పుడు కేంద్రప్రభుత్వములో సూచించినమార్పులవంటి మార్పులుచేయుచో సంస్థానాధిపతులు సమాఖ్యలో చేరసంసిద్ధులై యున్నారని ప్రకటింపబడెను. భావి భారతరాజ్యాంగ విధానమున సంస్థానములుగూడ చేరుట అత్యంతముఖ్యమని నేను తలచుచున్నాను. కావున ఈయవకాశము ను జారవిడువకూడదని తలచుచున్నాను. సంస్థానములలో నధికభాగము సమాఖ్యలో చేరునాయనువిషయము చూడదగియున్నది. అవి చేరుచో సంస్థానములను బ్రిటిషుఇండియాను ఫెడరేషనులో చేర్చి అనర్థదాయకమును, అసత్యమునునగు ప్రత్యేకత్వమును అంతముచేయుట యవసరమని సైమనుగారు చెప్పిరి.

వింతలు, విశేషములు

మనుష్యముఖముగల సాలెపురుగు

చైనాదేశములో చిపాటీయనను గ్రామములో మనుష్యునికివలెనే ముఖముగల సాలెపురుగొకటి దిక్కినది. ముఖము తెల్లగా పాలిపోయినట్లుండును. నల్లనికనుబొమ్మలు, నల్లనిముక్కు, తెల్లనిపెదవులు విపరీతమైనంతి పెద్దతల భయముగొల్పుచుండును. ఈసాలెపురుగుయొక్క తక్కినశరీరము మాత్రము మామూలుగా సాలెపురుగులకుండవలసినట్లేయున్నది. ఈపురుగు పైజెప్పిన గ్రామవాసియగు ఒక చైనావానికి తినయింటిలో దొరకెనట. అతడుదానిని "పీపిల్సు యడ్యుకేషనల్ యిన్స్టిట్యూషన్" అను పేరుగల ఒకపరిశోధన సంస్థకు బంపెనట.

ఇనుపగుండ్లకు చెక్కుచెదరని తల

వాసిటాడోలాఫ్ షోక్కల్నిక్ అను రష్యాదేశీయుడు యేదోనేరము చేసియుండి పోలీసుఅరెస్టుతప్పించుకొనుటకై తనతలపుఱ్ఱెమీద నూటిగాపుర్రు పెట్టుకొని పిస్తోలుతో కాల్చుకొనెను. అప్పుడు వెడలిన ఇనుపగుండు ఆతలపుఱ్ఱెను భేదించజాలక బంతికదా యెగిరినట్లు యెగిరిఆవలపడెను. అతడిపుడు పోలీసువారిచే అరెస్టు చేయబడినాడు. ఇట్టివిచిత్రమే ఆఫ్రికాలో డర్బానులో మరియొకటి జరిగినట్లు వార్తయున్నది. అక్కడ ఒకపనివాడు ఒకమేడయొక్క పదియవ అంతస్థుకిటికీనుండి సుత్తెనొకదానిని క్రిందికివేయగా ఆసుత్తె ఆక్రింద నుండినయొకని తలపైపడెను. కాని అతడేమాత్ర ముద్విగ్నమచ్ఛెందలేదు. చెక్కుచెదరలేదు.

రహస్య ప్రచారనిపుణులకంపెనీలు

అమెరికాలో యింతకాలము అకస్మాత్తుగా మనుష్యులను లేవనెత్తుకొనిపోయి, తాముకోరినంత ధనమిచ్చిననేగాని వారిని వదలిపెట్టమను వారివల నధనికులకు వ్యాపారులకును పారిశ్రామికులకును నష్టము కలుగుచుండెడిది. ఇపుడు యీకష్టమును మించిన మరియొకకష్టము యేర్పడినది. ఎవడైన పారిశ్రామికు డున్నచో వానితోఅదే పరిశ్రమయందు పోటీచేయుయితరులు అతనివస్తువులయెడ జనులలో విముఖతను కల్గించుటకై రహస్యప్రచారముచేయు నిపుణులను డబ్బిచ్చి యేర్పాటుచేయుచున్నారు. రహస్యప్రచారమొక ప్రత్యేకకళయైపోయినది. ఈరహస్య ప్రచారకులు తమకక్షీదారునికి ఎదిరివాని వస్తువులలో విషసంబంధములైన వస్తువులు కలిసినవని యో, ఆఎదిరికంపెనీయొక్క ఆర్థికస్థితి గట్టిదికానందున అదియెప్పుడో ఒకప్పుడు మునుకులను మూంచివేయునని యో, ఆపరిశ్రమలో పనివాండ్రకు కుష్ఠరోగ ముకున్నదని యో, లేక అపరిశ్రమదారులు విదేశీయులని యో గుసగుసల ప్రచారము చేయుదురట.

ఇట్లు రహస్యప్రతికూల ప్రచారముచేయుటకు ఛార్జి ఒక్కొక్కరికి రోజులు ౩ పౌనులేగాక ప్రయాణపుబత్తా మొదలగు ఖర్చులుకూడ యివ్వవలెనట.

ఈప్రకారముగా ఒకడు ఒకరివస్తువు విషయమై పదిమందికిచెప్పినచో అయిదేసి నిమిషాలకు ఒక సంభాషణలెక్కన ౩గి నిమిషాలలో ఆరహస్యము ౧౦౦౦౦౦ మందిలోవ్యాపించును.

ఇట్లు సబ్బులు, మోటారుకారులు, [illegible] లు, పెట్రోలియం, పొగాకువస్తువులు వీటినితయారుచేయువారందరు రహస్య ప్రచారకులను ఏరటుచేసికొనవలసిన విధియేర్పడినది:

తమాషాకు రైళ్ళపై బాంబులువేయు ధనికుడు

సిల్వెస్టిరన్ మాత్సుకాఅనతడు ఒకధనికుడగువర్తకుడు, చూచుటకు సామాన్యముగ మియెరుగనివానివలె నుండును. కానిఅతడు రైలుబండ్లను, వంతెనలను, రైలుమార్గములను యీదేశములలో బాంబులువేసి విరుగగొట్టి పాడుచేసెను నేరము మోపబడి విచారణకై బుడపెస్టుతీసికొని పోబడినాడు ఇతడు ఆస్ట్రియాప్రభుత్వమువారి అనుమతిపై బుడపెస్టుకు కొనిపోబడ నేరమేమనగా యితడు బుడపెస్టువియన్నాలోను—ఆస్టెను యత్రెస్సునుండి ౧౯౩౧ ఒకవంతెన సమీపమున బాంబుచే వంతెననుగొట్టించి రెండుపెట్టెలు క్రిందపడునట్లు చేసెను అందువలన ౨౩ మందిచచ్చిరట ౧౮ మందిగాయములయ్యెనట. ఇవంతయు మాత్సుకా తమాషాగా చూచుచుండెను. మాత్సుకానేరము చేసినవాడని యెవరికిగాని అనుమానమే లేకుండెను కాని అతడే తనక్రిందికి నిప్పు తెచ్చుకొనెను. ఎకాఫీహోటళ్ళలోను నుఱకొన్ని విహారస్థలములందును మాత్సుకా తానుచేసిన యీఘోరవినోదమును సగర్వముగా చెప్పుకొనసాగెను. ఈప్రకారము ఇదిపోలీసుల చెవులబడెను. మాత్సుకాపోలీసులతో తాముచేసిన నేరములను ఒప్పుకొనుచు మరియు తమాషాకు చేసినానని చెప్పెను.

నత్తి, మూగతనములకు చికిత్స

ఇపుడు పాశ్చాత్యదేశములలో అనేకులు నత్తి, మూగతనములకు భయపడవలసి లేకుండునట్లు చికిత్సాసంస్థలు యేర్పరుపబడినవి. నత్తికి, మూగితనమునకు విశేషానుభవముగల డాక్టర్లు చెప్పుకారణములు గమనింపదగినవి పైసంస్థలయందలి జయముగాంచిన డాక్టర్లు చెప్పుచున్నారుగదా, అనేకసందర్భములందు తల్లిదండ్రులు శిశువునోటితోఅడుగకముందే వలసినవస్తువులను యిచ్చుటలవాటువల్ల ఆ వస్తువులను అడుగుట యేమానుకొనును. అందువల్ల నోటిపనితప్పును. ఇదియొక కారణము. ఇంకొకటిసంప్రదాయముగా తల్లిదండ్రులకుండుచున్నదైనచో ఆరోగముబిడ్డకును సంక్రమింపవచ్చును. ఈకారణముచాలా తక్కువ సందర్భములలోమాత్రమేకనిపించుచున్నది. వేరొకటియే యేదేనిఅకస్మాత్తుగాసంభవించునట్టి పరిస్థితులవల్లదిగ్భ్రాంతిచెందినచోనరములు పుగల్గి నత్తియేర్పడవచ్చును అన్నిటికంటె ముఖ్యమైనది కొద్దిగామాటరానంతమాత్రాన మిత్రులును యితరులునుయెగతాళి చేయుచుండుటచేనత్తి ముదిరి కికూడనత్తియను భావమునుదృఢముగా కొనును కాబట్టియీరోగమునకు సంపూర్ణ విశ్రమనో విశ్రాంతియే తగినచికిత్సయని వైద్యులు చెప్పుచున్నారు. బాలునిదృష్టి తనయందలి లోపములపై కేంద్రీకరింపబడునట్లు అతనిమనస్సుకు విశ్రాంతినీయవలెను, విశేషమైన మిఠాయిలు వల్ల నరములకు విపరీతశ్రమకలుగరాదు. ఈ నియమములుచెయుటచే నత్తి మూగతనము నయము చేయవచ్చును.

"ఇండియాలో మలేరియావలన లక్షలకొలది జనులు మరణించుచున్నారు"—

౨౯ జులై ౧౯౩౮ నాటి
"(శ్రీవెన్సు జర్నలు పత్రిక"

ప్రసిద్ధ నాయకులును, డాక్టర్లును ఏమి చెప్పుచున్నారో చూడుడు—

బీహారు సెంట్రల్ రిలీఫు కమిటీ
(వైద్యశాఖ)
మోతిహారి

తా తారీఖు ౧౭ సెప్టెంబరు ౧౯౩౮
మెసర్సు ఏ అమీను అండుకో.
౧౯౩, (ఫ్రీరురోడ్డు కార్నాకు బందరు,
[illegible] బొంబాయి నెం ౩ కు

ము. ఖు. వ. నిజాం ప్రభుత్వము వారి యూనాని వైద్యశాల (హరిబావుల్లి)
శాఖముండి వచ్చిన పత్రమునకు తర్జుమా

నెం. ౧౭౯౭. తేదీ ౩ ఫర్వర్ది ౧౩౪౩ ఫ.

◯ యూనాని దవాఖానా శాఖయొక్క ముద్ర

ఇందువల్ల సర్టిఫికేటు యిచ్చుటఏమనగా. ఏ అమీను అండు కంపెనీవారి అంటిమలేరియా గుళికలు రోగులకు సంబంధకవిషయమై జాగ్రతవహించిన తర్వాత వాడబడినవి ఈగుళికలు చాలామంచివిగా కనబడినవి అంతే

దస్తఖతు/— మహామదు ఫక్రుద్దీనుఖాను
ఇన్స్పెక్టరు షఫాఖానా యూనాని, హరిబావుల్లి
ము ఖు. వ నిజాం ప్రభుత్వము

బీహారు సెంట్రల్ రిలీఫ్ కమిటీయొక్క వైద్యశాఖకు తమరుకావలెను అంటిమలేరియా గుళికలస్టాకును పంపినారు

వీటినినేను ఉచితముగా నా సహాయకులకు పంచిపెట్టుటయే మలేరియా చికిత్సలకై స్వయముగా కూడ ఉపయోగించి నాను

ఆగుళికలు అనేకలవిషయమున తీక్ష్ణమైన రక్తపు జ్వరము లోను. [illegible] జ్వరము లోను మూడురోజులలోనే జ్వరవృద్ధిని నిలిపివేసినవని నేను సంతోషముతో తెలుపుచున్నాను దీర్ఘకాలము నుండి వేధించు మలేరియా జ్వరములకూడ ఈమందుకు లొంగినవి.

ఈగుళికలు నాకు సంపూర్ణతృప్తి కలిగించినవి

౪ ఫర్వర్ది ౧౩౪౩ ఫసలీ
హైద్రాబాదు (దక్కను)

నేను అంటిమలేరియా మాత్రలను నా సేవకులలో ఒకరిచేతను, నాబంధువులలో ఒకరిచేతను ఉపయోగించుచట్లు చేసితిని

ఇద్దరికిని మేలు ఆయినది ఈమాత్రలు మలేరియాజ్వరములో తప్పక మంచిగుణమిచ్చును ఆ దులో సింకోనా కలిసి యున్నగాని [illegible] లవరకు శుద్ధిచేయబడినవి కొబ్బరి [illegible] ను లేవు,

దస్తఖతు/—మహమ్మద్ బాకార్
మెహతెమీం. యూనాని డిస్పెన్సరీ

రచన తరువాతలశాఖ ఉస్మానియావిశ్వవిద్యాలయము.
వ నిజాం రాష్ట్రము హైద్రాబాదు— (దక్కను)
మొహం రాండము. ౪ ఫర్వర్ది ౧౩౪౩ ఫ

నేను "అంటిమలేరియా" మాత్రలను స్వయముగా నుపయోగించినాను. నాయింటిలో మరికొందరిచేతను ఉపయోగింపజేసినాను. నేను ప్రత్యక్షముగా దాని ఉపయోగములనుపరీక్షించిన తర్వాత ను ఆ మాత్రలు మలేరియా నివారణలో క్వినైనుకంటె ఎక్కువ పనిచేయునవనికొన్నింటిని వాటిలాభములలో క్వినైను బేగస్సుది ఏమనగా, క్వినావలె ఆకి నోరెండుయారు, తలతిరుగుడు, చెవులలోగడియులు మొదలగునవి జనులకు కలగించదు దస్తఖతు — ఏ హాసన

అబు హైమ్యాన్ మౌలు అబు
రాదస్తూరానా . ౭౪—౭—౩౮

మీ ఆంటి మలేరియా గుళికలు అద్భుతము లు
మీ విశ్వాసపాత్రుడైన
దస్తఖతు/— మిసర్సు జి ఎచ్ నాప్సిరు

పాలీక్లినక్సు, ౨౩—౭—౩౮
ఏ అమీను అండుకోవారికి,
బొంబాయి

అయ్యా,

నేను మజఫర్పూరులో బీహారు సెంట్రలు రిలీఫు కమిటీపక్షమున వైద్యాధికారిగా పనిచేయుచుండినపుడు నేను మీఅంటి మలేరియాగుళికలను పయోగించి చూచి [illegible] మంచిఫలము [illegible] పడినను

మలేరియావలన బాధపడుచున్నవారెవరు నాకు కనబడినను [illegible] మరుగా నుపయోగించుటకు గట్టిగా సిఫారసుచేయుదును

తమ,
దస్తఖతు/
యం డి. బి యస్

ముజఫర్పూరు
౧౧—౭—౧౯౩౮.

ఏ. అమీను కంపెనీవారికి
౧౯౩, (ఫ్రీరురోడ్డు,
బొంబాయి

బీహారు సెంట్రలు రిలీఫుకమిటీయొక్క వైద్యశాఖకు మీరుపంపిన అంటిమలేరియా గుళికలవలన మంచిగుణము కనిపించినది. కొన్ని విషయములలో ఈగోలీలు క్వినాకంటె మంచివని అనేక జిల్లాలనుండి చాలమంది తెలిపినారు మా ప్రాంతములలో ఈగుళికలను విశేషముగా అడుగుచున్నారు గాన, దయ నుంచి మరికొన్నింటిని పంపగలరు.

తమ..

వైద్యసహాయ, ఆరోగ్య రక్షణశాఖ
బీహారు సెంట్రలు రిలీఫు కమిటీ

కట్టెల్మండి, హైద్రాబాదు (దక్కను
౧౨ అక్టోబరు ౧౯౩౮.

మెసర్సు అమీను కంపెని
౧౧౯౩ (ఫ్రీరురోడ్డు. కార్నాకు బందరు,
బొంబాయి

అయ్యా,

మీ హైద్రాబాదుఏజంటు బీదలకు పంచిపెట్టుటకై నాకు మీఅంటిమలేరియా గుళికలసీసాలను అనేకములను యిచ్చినారు మలేరియాచే బాధపడుచుండువారు దానిని ఉపయోగించిచూచి మంచిఉపయోగము కలదని చెప్పినారు. దీర్ఘకాలము నుండి బాధించు మొండిమలేరియాకుగూడ నేను వాటిని ఉపయోగించిచూచినాను. వాటిఫలితము అద్భుతముగనున్నది.

అది అద్భుతమైన భారతీయౌషధమనియు, అన్నివిధముల క్వినాకంటె శ్రేష్ఠతరమైనదనియు, నేను చెప్పగలను. సాధారణ జ్వరములలోగూడ అవి మంచిఫలము నిచ్చెను. ఇటువంటి నిరుపద్రవకరములైన మంచిమందులు కావలెనని జనులుకోరుచుండిరి ఇప్పుడు మామందును కనిపెట్టినవారిని నేనభినందించుచున్నాను. ఇక్కడిజనులు ఈమందును అధికముగా కొనుచున్నారు.

దస్తఖతు/ సీ ఆ జాలే హాసన్ ర్క్షజి హైకోర్టు వకీలు
హైద్రాబాదు కాంగ్రెసుకమిటీ ఉపాధ్యక్షుడు

ధరలు

౧ అమీనుగారి అంటిగానో స్పెసిఫిక సీసా ౧కి
హాలీ సా ౫—౦—౦

౨ అమీనుగారి అంటిమలేరియా బిళ్లలు సీసా ౧కి
హాలీసా ౧—౪—౦

౩ అమీనుగారి అంటిపయోరియా డెంటల్ క్రీము
ట్యూబు ౧కి హాలీసా ౦—౧౨—౦

అప్పుడప్పుడు వచ్చు జ్వరమును ఆపుటకు
స్త్రీలకు, పురుషులకు, శిశువులకును అది

నిజముగా ఒక వరప్రసాదము

అని మేము చెప్పుచున్నాము.
ఏలనగా

పనిచేయుటలో అమీనుగారి అంటిమలేరియా గుళికలు క్వినాకంటెగూడ తప్పక గుణమిచ్చును. జ్వరమును [illegible] ముఖ్యముగా అన్నివిధముల మలేరియా జ్వరమును పోగొట్టటలో అవిచాల తృప్తికరముగ పనిచేసినవి.

ఈ స్పెసిఫిక మందులో గులాంచా, చిరెటా, నీమ్, ఛాక్సీర్, [illegible], సింకోనారబ్, కార్ట్— మొదలగు సవకరములైన ఔషధులు చేరియుండుటచే స్త్రీ, పురుషులును, శిశువులును దానిని నిశ్చయముగా ఉపయోగించవచ్చును. [illegible] టవలన తెలుపుగలుగును భయముగల సందర్భములలో దానిని తప్పక ఉపయోగించవచ్చును.

ఈగుళికలలో అర్సెనిక్, స్ట్రిచ్నైను, అలోనైటు మొదలైనవేవియు చేరలేదు. వెల ౧౦౦ గోలీల సీసాకు [illegible] హాలీ ౫—౦ (ప్యాకింగు ఛార్జీలు, టపా ఛార్జీలు వేరే)

'మీఆర్డరు రాగానే, ఒకబుడ్డినికూడ మీయింటికే పంపగలము.

ఒకడజను అంతకంటె పైబడిన సంఖ్యగల సీసాలకు ఆర్డరిచ్చుచో ప్యాకింగు, టపా ఛార్జీలు మేమేభరింతుము.



నోటు — డాక్టర్లకు, మిల్లులకు, ఫ్యాక్టరీలకు, ఆసుపత్రులకు, ధర్మసంస్థలకు కోరినచో ఉచితముగా నమూనాలు పంపబడును

సంకోచము వలదు. అమీనుగారి ఆంటి మలేరియా గుళికలకై
మీ ఆర్డరును

అమీను అండుకో.; ఆరోగ్య ఔషధములను తయారు చేయువారు అమ్మువారు
[illegible] "అమీన్కో" ౧౯౩ (ఫ్రీరురోడ్డు, కార్నాబందరు, బొంబాయి ౩
[illegible] బొంబాయి, వారికి పంపుడుకు టెలిఫోన్ నెం } ౨౦౩౧౧ / ౪౨౩౪
బ్రాంచి — హామీద్ అహమ్మద్,
యక్సెల్సియర్ బిల్డింగు, హైద్రాబాదు, (దక్కను)

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

- హిందువుల పండుగలు
- ఉచ్ఛల విషాదనాటకము
- కృష్ణార్జున సంవాదము
- సంఘోద్ధరణ
- కర్నూలురాజ వంశావళి
- కృష్ణాలహరి
- సుధాలహరి
- జీకింటిరామ శతకము
- బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)
- రఘునాథ
- చారుమీనారు
- పంచముల చరిత్ర
- హాలీకల్దారు జంత్రి
- కొర్లు కుబూలియ్యతులు 100 కి
- ప్రాంసరీనోట్లు

వలయువారు:—
గోలకొండపత్రికాలయము త్రూపుజ
హైద్రాబాదు (ద

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Editor K Balakrishna Reddy